01ATP25FF_01ATP25FF.qxd 25-10-2022 PM 11:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 26 అక్టోబర్ 2022 పేజీలు : 04

పరీక్షల పేరుతో పైసా వసూల్..!

- పుట్టగొడుగుల్లా ల్యాబోరేటరీలు
- గుర్తింపు ఉన్నవి కొన్ని.. లేనివి మరోన్నో..
- ఇష్టాను సారంగా నిర్ధారణ పరీక్షలు

మడకశిర టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

.వైద్య పరీక్షల కోసం వెళ్తున్న రోగులను ల్యాబుల యజమానులు పీల్చి పిప్పి చేస్తున్నాయి. వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులను కొన్ని ప్రైవేట్, క్లీనీకులు, ఆసుపత్రుల యజమాన్యాలతో కుమ్మక్కై అవసరం లేకున్నా వైద్య పరీక్షలను చేస్తూ డబ్బులు దండుకుంటున్నాయి. అనుమతులు లేకుండా ల్యాబులను నిర్వహజంచడమే కాకుండా అర్హత లేని టెక్నీషియన్లను పెట్టి పరీక్షలు చేయిస్తూ రోగులప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మడకశిర, గుడిబండ, అగళి, అమరాపురం, మండలాల్లో ప్రైవేట్ ల్యాబులు పెట్టి రోగుల నుంచి వేళల్లో డబ్బులు గుంజుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విజృంబిస్తున్న విష జ్వరాలు ప్రైవేట్ ల్యాబులకు వరంగా మారాయి. ఒకప్పుడు వైద్యులు రోగి నాడి పట్టి కారణమేంటో తెలుసుకునే వారు రోగి చెప్పిన లక్షణాలను బట్టి తెలుసుకుని వారు, రోగి చెప్పిన లక్షణాలను బట్టి మందులు ఇచ్చేవారు. అవి వాడిన ఫలిం కనిపించకపోతే వైద్య పరీక్షలకు పంపేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. నాడి పట్టుకునే నాథుడే కరువయ్యాడు. ముందు వైద్య పరీక్షలు చేసిన అనంతరమే వైద్యం చేస్తున్నారు. దీన్నే అవకాశంగా మార్చుకున్న కొందరు ల్యాబుల నిర్వాహకులుగా అవతారమెత్తారు. కొంత మంది ఆర్ఎంపిలు, ప్రైవేట్ వైద్యులతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 20 నుంచి 30 శాతం కమిషన్లు ఇస్తూ రోగుల నుంచి అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన వైద్య, ఆరోగ్యశాఖ పట్టనట్లు వ్యవహించడంతో వీధికి ఓ ల్యాబు పుట్టుకొస్తుంది. వివిధ మండలాల్లో రోజురోజుకు డయాగ్నోస్టిక్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కొన్ని నెలల కిందట పట్టణంలోని ఓ ల్యాబులో మడకశిర నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారికి సంబంధించిన తన భార్యకు బ్లడ్ శాంపిల్ తీశారు. ఆ అధికారి భార్యకు ఓ పాజిటివ్ బ్లడ్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ అధికారి అనుమానం వచ్చి అనంతపురం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బ్లడ్ చెకప్ చేయింగా ఆ గర్భవతికి బి పాజిటివ్ అని రిపోర్టు ఇచ్చారు. ఇలా రిపోర్టులను తారుమారు చేస్తే ఆ గర్భవతి పరిస్థితి ఏంటని ఆయన ప్రభాతవార్తతో తెలియజేశారు. ఇలాంటి నకిలీ ల్యాబులపై చర్యలు తీసుకునే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఓ అధికారి ప్రభాతవార్తతో తెలియజేశారు. నియోజకవర్గంలో దాదాపు 35 పైగా ప్రైవేట్ ల్యాబులు ఉన్నట్లు అంచనా వీటిలో రెండు సెంటర్లకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు సమాచారం. కనీస అర్హతలు లేని వారు సైతం డయాగ్నాస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ రోగులకు వైద్య పరీక్షలు చేయిస్తూ యజమానులు మాత్రం జోబులు నింపుకుంటున్నారు. కొంత మంది వైద్యులు కూడా వారు సిఫార్సు చేసిన డయాగ్నస్టిక్ సెంటర్‌లోనే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. అందుకు భిన్నంగా మరోచోట పరీక్షలు చేయించుకుంటే రిపోర్టులు సరిగా లేవంటూ తిరిగి పరీక్షలు చేస్తున్న ఘటనలు కోకొల్లలు. రక్తంలో కొవ్వు నిల్వల కోసం చేయించే లిపిడ్‌ప్రొఫైల్ టెస్టుకు రూ.500, థైరాయిడ్ ప్రొఫైల్‌కు రూ.600, కిడ్నీ ప్రొఫైల్ రూ.650, బ్లడ్ యూరియా రూ.150, యూరిక్ యాసిడ్ రూ.200, టైఫాయిడ్, మలేరియా రూ.250, షుగర్ టెస్ట్ రూ.200, డెంగ్యూ నిర్ధారణ 800 నుంచి 1200, బ్లడ్ గ్రప్ తెలుసుకునేందుకు రూ.200 హెచ్‌బి పరీక్షకు రూ.100 వసూళ్లు చేస్తున్నారు. ఒకే డయాగ్నిస్టిక్ సెంటర్ వైద్యులకు ఇచ్చే కమిషన్ బట్టి వివిధ రకాల ఫీజులు వసూలు చేస్తున్నారు.

హంద్రీనీవాకు నీటిని విడుదల చేసి

రైతులను ఆదుకోండి

- ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
- నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబుకు లేఖ

మంత్రికు లేఖ రాస్తున్న ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ కోరారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబుకు లేఖ రాశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి హంద్రీనీవా కాలువకు శ్రీశైలం జలాశయం నుండి నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారని దీంతో కాలువ పొడవునా అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 50వేల ఎకరాల్లో సాగులోవున్న మిరప, వరి, వేరుశెనగ, ప్రత్తి, పొద్దు తిరుగుడు, మొక్కజొన్న తదితర పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. మిరప పంట రెండున్న నెలల వయసు ఉండగా భారీ వర్షాల అనంతరం సేద్యం చేసుకొని ఎరువులు చల్లుకున్నారని ఇప్పుడు ఆ పంటకు నీరు అందించడం అత్యవసరమన్నారు. ఇప్పుడు నీరివ్వకుంటే ఎరువుల ప్రభావంతో చెట్లు మోత్తం వాడిపోతాయన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేకమంది రైతులు కుళ్లిపోయిన మిరప పంటను తొలగించుకొని ఇతర పంటలు పెట్టుకోవడానికి సిద్ధం చేసుకున్నారన్నారు. హంద్రీనీవా కాలువకు గత ఐదారు సంవత్సరాలుగా ఫిబ్రవరి నెలాఖరు వరకు నీరు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని అయితే ఈ ఏడాది నీటి విడుదల జరిగిన 3 నెలలకే నీటిని నిలిపివేయడం ఏంటో అర్థం కావడంలేదన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన కూడా ఇలాగే అర్ధాంతరంగా కాలువకు నీటిని నిలిపివేయడంతో నాడు దాదాపు 25వేల ఎకరాలకుపైగా స్టాండింగ్ క్రాప్‌ను రైతులు కోల్పోయి కోట్ల రూపాయల పెట్టుబడులు, దిగుబడులను కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు కూడా మరొకమారు హంద్రీనీవా కింద పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ఈ ఏడాది జూలై 20వ తేదీన శ్రీశైలం జలాశయం నుండి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారని ఇలా అర్ధాంతరంగా నీటిని నిలిపివేయడంతో రైతులు పెద్దఎత్తున నష్టపోవాల్సి వస్తుందన్నారు.

తెలుగుదేశం పార్టీలో...

ఒక కుటుంబానికి ఒకే సీటా..?

- అధిష్టానం నిర్ణయించిందని జోరుగా ప్రచారం
- తర్జన భర్జనలో అభ్యర్థులు
- వచ్చే ఎన్నికల్లో టికెట్ల కోసం పోటా పోటీ ప్రయత్నాలు

జేసి ప్రభాకర్‌రెడ్డి

జేసి పవన్

పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో వచ్చే శాసనసభ, లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికలో ఒక కుటుంబంలో ఒకరికే ఇస్తారా.. లేకా ఇద్దరికి కూడా అవకాశం కల్పించనున్నారా అన్నది చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో ఒక కుటుంబానికి ఒకటే సీటు ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయానికి వచ్చాడని, ఆ పార్టీలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఒక వేళ ఒక కుటుంబానికి ఒక్కరికే టికెట్టు ఇస్తే ఆ కుటుంబానికి చెందిన మిగతావారు ఎలా స్పందిస్తారు. టీడీపీ అధినేత అందరికీ సర్ధిచెబుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది.

ఇప్పటికే కొందరికి ఈ నిర్ణయం మేరకు మీ కుటుంబంలో మరొకరికి టికెట్టు ఇవ్వ లేమని ఒకరికే ఇస్తామని స్పష్టం కూడా పార్టీ అధిష్టాన వర్గం చేస్తున్నట్లు వినికిడి. వచ్చే ఎన్నికల నాటికి అభ్యర్థుల బలా బలాల నాటికి కుటుంబానికి ఒకరికంటే ఎక్కువ మందికి సీట్లు ఇస్తారా లేదా అన్నది ఇప్పుడు చెప్పలేం. అనంతపురం జిల్లాకు సంబంధించి తాడిపత్రి శాసనసభ స్థానానికి టీడీపీ తరుపున జెసి ఫ్యామిలీకి టికెట్టు దాదాపు ఖరారైనట్లే. ఈ స్థానానికి మాజీ మంత్రి జేసి దివాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి టికెట్టు ఆశిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డి తనయుడు జెసి అస్మిత్‌రెడ్డి టీడీపీ తరుపున పోటీ చేసి వైసీపీ అభ్యర్థి పెద్దారెడ్డి చేతిలో ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో తాడిపత్రి స్థానం నుంచి ఎవరు బరిలో దిగుతారన్నది చర్చనీయాంశంగా మారింది. అదే కుటుంబానికి చెందిన మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి అనంతపురం అర్బన్ స్థానాన్ని ఆశిస్తున్నారు. అందులో భాగంగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలు, జెసి పవన్‌రెడ్డి ముమ్మరం చేశారు. ఒకవైపు ప్రభాకర్‌చౌదరి, మరోవైపు జెసి పవన్‌రెడ్డి వర్గాలు పటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఇటీవల కాలంలో కొద్ది నెలలుగా జెసి పవన్‌రెడ్డి రాజకీయాలకు దూరంగా ఉంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో మీ కుటుంబానికి ఒక టికెట్టే. మీరు అనంతపురం అర్బన్ విషయంలో జోక్యం చేసుకోవద్దండని జెసి పవన్‌రెడ్డికి పార్టీ అధిష్టాన వర్గం చెప్పడం వల్లే వాళ్లు సైలెంట్ అయ్యారని ప్రత్యర్థి వర్గం చెబుతోంది. అయితే జెసి వర్గం మాత్రం కొన్నాళ్లు సైలెంట్‌గా ఉండండి మీ అండగా నేనున్నాను, మీకేం చేయాలన్నది నాకు తెలుసని చంద్రబాబు అభయం ఇచ్చారని చెబుతున్నారు. ఈ విధంగా జెసి కుటుంబం తాడిపత్రితోపాటు అనంతపురం అర్బన్ కూడా ఆశిస్తున్నారు. ఇదే సమయంలో పరిటాల కుటుంబం రాప్తాడు శాసనసభ స్థానంతోపాటు ధర్మవరం సీటును ఆశిస్తున్నారు. రాప్తాడు నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నుంచి యువనాయకుడు పరిటాల శ్రీరామ్ వచ్చే ఎన్నికల్లో బరిలో దిగాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ స్థానాల విషయంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. పరిటాల కుటుంబం విషయంలో కూడా ఒక కుటుంబానికి ఒకటే సీటు అంటే రాప్తాడు సీటుతోనే సరిపెట్టు కోవాల్సి వస్తుంది. రాప్తాడు సీటు దాదాపు పరిటాల కుటుంబానికి ఇచ్చినట్లే. ఇదే సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూడా ఇదే రకమైన రాజకీయం నడుస్తోంది. కర్నూలు జిల్లాలో సీనియర్ నేత, మాజీ ఎంపి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి టీడీపీ తరుపున కర్నూలు లోక్ సభ స్థానాన్ని ఆశిస్తున్నారు. కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి కోట్ల సుజాతమ్మ ఆలూరు శాసనసభ స్థానం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. డోన్ శాసనసభ స్థానం టికెట్టును ఇప్పటికే ధర్మవరం సుబ్బారెడ్డికి ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆలూరు స్థానం నుంచి బరిలో దిగాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే సమయంలో కర్నూలు జిల్లాకు చెందిన కెఇ ఫ్యామిలీ కూడా రెండు స్థానాలను ఆశిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి కెఇ కృష్ణమూర్తి తనయుడు శాంబాబు పత్తికొండ సీటును ఆశిస్తుండగా మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ ఆలూరు శాసనసభ టికెట్టును ఆశిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలూరు టికెట్టు ఎవరికి ఇస్తారన్నది హాట్ టాపిక్‌గా మారింది. అలాగే భూమా ఫ్యామిలీ కూడా కర్నూలు జిల్లాలో రెండు టికెట్లను ఆశిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. దివంగత మాజీ ఎంపి భూమా నాగిరెడ్డికుమార్తె అయిన మాజీ మంత్రి అఖిల ఆళ్లగడ్డ శాసనసభ స్థానం టికెట్టును ఆశిస్తున్నారు. అఖిల సమీప బంధువు భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల శాసనసభ స్థానం టికెట్టును ఆశిస్తున్నారు. ఈ విధంగా కర్నూలు జిల్లాలో 3 ఫ్యామిలీలు రెండేసి టికెట్లను ఆశిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి కడప జిల్లాలో కూడా ఇలాంటి పరిస్థితే కొన్ని నియోజకవర్గాల్లో ఉంది. కడప జిల్లాలోని మైదుకూరు స్థానం నుంచి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్‌కు టికెట్టు దాదాపు ఖరారు చేశారు. సుధాకర్ యాదవ్ కుమారుడు మహేష్ యాదవ్ గుంటూరు జిల్లా నరసరావు పేట నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్లు తెలియ వచ్చింది. టీడీపీ సీనియర్ నేత ఎనుమల రామకృష్ణుడుకు మహేష్‌యాదవ్ అల్లుడు అవుతాడు. యువ నేత లోకేష్ ద్వారా మహేష్ యాదవ్ నరసరావు పేట నుంచి పోటీ చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. అదే విధంగా కడప లోక్ సభ స్థానానికి శ్రీనివాసరెడ్డి పోటీ చేయడం దాదాపు ఖరారైందని చెప్పవచ్చు. శ్రీనివాసరెడ్డి సోదరుడు రమేష్‌రెడ్డి రాయచోటి నుంచి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఈ విధంగా రాయలసీమ జిల్లాల్లో టీడీపీ తరుపున ఒక కుటుంబం వారు రెండేసి టికెట్లను ఆశిస్తున్న నేపథ్యంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది చర్చనీయాంశంగా మారింది. ఒక కుటుంబానికి ఒక టికెట్టు అని పార్టీలో జరుగుతున్న ప్రచారం నిజమా కాదా అన్నది తేలాల్సి ఉంది.

అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

-ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నవంబర్ కల్లా పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బంసత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే వివిధ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యం తగదని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 35 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన అర్జీలు మళ్ళీ, మళ్ళీ రాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, ఆర్.బి.కె కేంద్రాలు, విలేజ్‌హెల్త్ క్లీనిక్‌లు రానున్న నవంబర్ మాసానికి పూర్తి చేయాలని, అందుకు సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మడకశిర నియోజకవర్గంలో అగళి, అమరాపురం, మండలాల్లో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని,వేగవంతం చేయాలని ఆదేశించారు. మరో వారంలోపు పెండింగ్ బిల్లులు జమకానున్నాయన్నారు. ముదిగుబ్బ, గోరంట్ల, సోమందేపల్లి, హిందూపురం, నల్లమాడ, తనకల్లు మండలాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలపై ప్రత్యేకదృష్టి సారించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని, అనేక మున్సిపాలిటీల్లో బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని రూఫ్‌లెవల్ స్థాయికి, రూఫ్‌లెవల్ స్థాయిలో ఉన్నవాటినిఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలుసంక్షేమ కార్యక్రమాలపై నిర్దేశించిన లక్ష్యాలను మండలాల వారీగా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 413 కమ్యునిటీ సానిటరీ కాంప్లెక్స్‌లుమంజూరు కాగా, ఇప్పటి వరకు 30 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎట్టిపరిస్థితిలో సచివాలయాల ప్రక్కనే ఖచ్చితంగా నిర్మాణం చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణపు పనులు వెంటనే పూర్తి చేయాలని ఈ అంశంలో పెండింగ్‌లో ఉన్న పెనుకొండ, సోమందేల్లి, సికెపల్లి, ముదిగుబ్బ, కనగానపల్లి, తాడిమర్రి, కదిరి, నల్లమాడ, నల్లచెరువు, తలుపుల, అమడగూరు, బుక్కపట్నం, కొత్తచెరువు, గుడిబండ ఆయా మండలాల అధికారులతో సమీక్షించారు. ఈ నెల 25 నుండి 31వ తేదివరకు ఆధార్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ప్రబుత్వం ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నదని, తప్పనిసరిగా బయోమెట్రిక్ న్యూ ఆధార్ ఉచిత నమోదు 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు పూర్తయిన వెంటనే తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన తహశీల్దార్ గోపాలకృష్ణ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, డిఇఓ మీనాక్షి, సిపిఓ విజయ్‌కుమార్, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జవాన్ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

- మోటారు సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి

అనంతపురం , అక్టోబర్ 26 ప్రభాతవార్త)

భారత ఆర్మీ జవాన్ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పిటిసి గ్రౌండ్ నుండి బెంగళూరుకు బయలుదేరి వెళ్లనున్న మోటా రు సైకిల్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీని ప్రారంభించడానికి స్థానిక పిటిసి గ్రౌండ్స్ చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆ బృందానికి నాయకత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ నాయర్ స్వాగతం పలికి తమ బృంద సభ్యులను జిల్లా కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో వారి బృందం గ్రూపు ఫోటో దిగారు. తదనంతరం కలెక్టర్ ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని ఆర్టిలరీ సెంటర్ 69 సంవత్సరాలు పూర్తి చేసుకన్న సందర్భంగా భారత ఆర్మీ జవాన్లు, వారిపై ఆధారపడన వారి సేవను స్మరించుకోవడానికి, ఆర్డిలరీ సెంటర్ హైదరాబాద్ నుంచి ధనుష్కోటి వరకు 3 వేల కి.మీ మేర మోటార్ సైకిల్ యాత్రను నిర్వహిస్తోందని అన్నారు. నిన్నటి రోజున హైదరాబాదు నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నిన్నటి రాత్రి అనంతపురం చేరుకున్నారన్నారు. ఈ రోజు ఉదయం అనంతపురం నుంచి బెంగళూరు, సేలం, మధురై ధనుష్కోటి, తిరుచిరాపల్లి, పుదుచ్చేరి, చెన్నై, శ్రీ హరికోట, సూర్యలంక మీదుగా సాగుతుందన్నారు. వీరి ప్రయాణంలో వివిధ ఎన్‌సిసి యూనిట్లతో పాఠశాలల్లో ఉపన్యాసాలను ఇస్తుందన్నారు. ముఖ్యంగా యువతకు రోడ్డ భద్రత, సురక్షిత

జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

డ్రైవింగ్ నైపుణ్యాలు ట్రాఫిక్ నిబంధనలను పాటించడంపై కూడా బృందం అవగాహన కల్పిస్తుందన్నారు. యువతను ఇండియన్ ఆర్మీలో నమోదు చేసుకునేలా ప్రేరేపిస్తుందని.. ఆ స్ఫూర్తితో యువ సైన్యంలో చేరడానికి ఆసక్తి చూపాలన్నారు. వీరి ఈ యాత్రలోని బృందం మాజీ సైనికులు, ప్రజా యుద్ధ అనుభవజ్ఞులు , గ్యాలంట్రీ అ వార్డు విజేతలతో సంభాషిస్తుందన్నారు. ఈబృందం బెంగళూరులో నివసిస్తున్న దివంగత మేనేజర్ సందీప్ ఉన్ని క్రిష్టన్ కుటుంబాన్ని పరామర్శించి పర్యటన కొనసాగిస్తుందనానరు. ఈ బృందంలోని సభ్యులే కాకుండా ర్మా, దేశంలోని వివిధ విభాగాలకు చెందిన ఆర్మీడ్ ఫోర్సెస్, యూనిఫామ్, సర్వీసెస్‌లో ఉన్న వారు పండుగల సందర్భాల్లో సైతం వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నాని ప్రసంశించిచారు. వారందరికి ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్టినెంట్ కల్నల్ కలెక్టర్ తో మాట్లాడుతూ తమ బృందంలో 10 మంది డైరెక్టర్లు, ఇద్దరు అధికారులు, ఒక జూనియర్ కమిషన్ల ఆఫీసర్ , 8 మంది నాన్ కమిషన్ అధికారులు) ఉన్నారన్నారు. నిన్నటి రోజున హైదరాబాదులోని ఆర్టిలరీ సెంటర్ నుంచి మోటార్ కార్పోరేషన్ ఫ్లాగ్ ఆఫ్ చేశారని కలెక్టర్ వివరించారు. భారత ఆర్మీ జవాన్లు, వారిపై ఆధారపడిన వారి సేవలను స్మరించుకోవడాఇనకి ఆఇ్డలరీ సెంటర్ హైదరాబాదు నుంచి 13 రోజుల్లో సుమారు 3 వేల కి. మీల దూరాన్ని కవర్ చేయడమే కాకుండా కత్తగా ప్రారంభించిన అగ్నిపత్ పథకం ద్వారా యువతను ఇండియన్ ఆర్మీలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడ, దక్షిణ భారత ప్రాంత పౌరులలో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడం ఈ బైక్ ర్యాలీ ఉద్దేశ్యమన్నారు. ఈనెల 23 నుంచి సాగుతున్న ఈయాత్ర 2022 నవంబర్ 5 హైదరాబాదులో ముగించనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో మధుసూదన్ , స్థానిక తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, హెచ్‌సిఎల్ ఏరియా సేల్స్ మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తేదేపా ఎమ్మెల్యే టికెట్ రేసులో మల్లికార్జున

- నియోజకవర్గంలో మంచి పట్టున్న వ్యక్తి అంటున్న ప్రజలు

మడకశిర అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి రానున్న ఎని న్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవిగా చెప్పుకోవచ్చు. అధికారపార్టీ వైకాపాను ఎదుర్కొనాలి అంటే నియోజకవర్గంలో మంచి పట్టున్న వ్యక్తికి టికెట్ ఇవ్వాలని అనేక మంది ప్రజలు చర్చించుకొంటున్నారు. ఎన్నికల నగరా మ్రోగకపోయినా పనుపు పార్టీలో తెలుగు తమ్ముళ్లు క్యూకడుతున్నారు. ఆశావాహులు రోజురోజుకు అంతకంతకు పెరుగుతూనే ఉన్నారు. గత ఎన్నికల సమయంలో అధిష్ఠానానికి వ్యక్తిగత వివరణతో(బయోడేటా) కలసి టికెట్ ఆశించిన వ్యక్తి ఆర్‌డబ్ల్యూఎస్ విశ్రాంత ఏఈ మల్లికార్జున ఒక్కరు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్, నారాలోకేష్, కళావెంకట్రావులకు వ్యక్తిగత వివరణలతో కలసి సమన్వయకమిటి సమావేశంలో కూడా పాల్గొన్నారు. ఆఖరి నిమిషంలో టికెట్ అందలేదు.అయినా ఏమాత్రం నిరాశ చెందక తేదేపా కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ సత్సంబంధాలతో కొనసాగుతున్నారు. మల్లికార్జున ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు సపరిచితుడు. నియోజకవర్గంలో మంచి పట్టున్న వ్యక్తికూడా అని బహిరంగంగా చర్చించుకొంటున్నారు. 35 సంవత్సరాలుగా ఈ వ ృత్తిలో ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించారు. ఇతని సేవలు గుర ్తించిన ప్రభుత్వం 2012లో ఉత్తమ ఇంజనీర్‌గా సేవా పురస్కారం కూడా అందించారు. మహాత్మ సేవాసమితి పేరుతో అప్పటి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తన కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారం అందుకొన్న సందర్భంగా ఇతన్ని ఘనంగా సన్మానించారు. 1996 నుండి 2011 వరకు ఏపి ఎన్‌జిఓ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మరియు జేఏసి నాయకుడిగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల కోసం అనేక రకాలుగా పోరాటాలు చేసిన మల్లికార్జున ఉద్యోగులతో మంచి గుర్తింపు తెచ్చుకొన్నాడని అంటుంటారు. 2014లో పార్టీలకతీతంగా సమైక్యాంధ్ర

నిజాయితీగానే భూమి కనుగోలు చేశాం

-కబ్జా చేశామన్నది అపద్దం

గోరంట్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడి

మండలంలోని పాల సముద్రంలో మేము కొనుగోలు చేసిన 99 సర్వే నెంబర్‌లో 7.74 ఎకరాల భూమిని ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా డబ్బులు ఇచ్చి చిలమత్తూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకున్నామని చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డిలు మంగళవారం పత్రికావిలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలసముద్రం రెవెన్యూ పొలంలో 1929 సంవత్సరంలో బిఎ 1427-38 మేరకు 1929 మార్చి 13న 99సర్వేనెంబర్‌లో 7.74 ఎకరాల భూమిని కొరిచి పాపిగాడు అనే వ్యక్తికి పట్టా ఇవ్వగా అతని సంతానం కొరిచి వీరప్ప, కొరిచి రంగప్ప, కొరిచి పాపమ్మల నుండి మేము కొనుగోలు చేయగా అదేవిధంగా ఈ జమీనులో రంగప్ప 99.1 సర్వేనెంబర్‌లో 58 సెంట్లు, 99.4 సర్వేనెంబర్‌లో 2.46 సెంట్లు పంచుకున్నారని వీరప్ప మృతి చెందగా కుమారుడు వెంకటరాముడు, అంజనప్ప, గంగాధర్ ముగ్గురు కలిసి బాలన్నగారిపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి తండ్రి బాలిరెడ్డి 99.3 సర్వేనెంబర్‌లో 3.92 ఎకరాల భూమిని రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 1372/2012 మేరకు విక్రయించారు. అయితే వెంకటరెడ్డి, పద్మజ భర్త చంద్రశేఖర్‌రెడ్డి, నిర్మల భర్త హేమారెడ్డికి 99.3లో 1.50 ఎకరాలు జమీనును 3.92పైకి 1347/2022 డాక్యుమెంట్ మేరకు 2022 సెప్టెంబర్ 17న విక్రయించారు. కొరిచి రంగప్ప చెల్లెలు పాపమ్మకు 19-1లో 58 సెంట్లు, 99-4లో 2.47 ఎకరాలు జమీనును దాన విక్రయం చేశాడు. పాపమ్మ, వెంకటరెడ్డి తండ్రి బాలిరెడ్డి, కె.నాగభూషణంరెడ్డి 3971/2012 మేరకు వారికి విక్రయం చేసింది. వారు ఇరువురు కలిసి కొండా వినయరెడ్డి తండ్రి కొండా కృష్ణమూర్తికి రిజిస్టర్ చేయించారు. అదే జమీనును మెట్టు గోవిందురెడ్డికి, చంద్రశేఖర్‌రెడ్డికి 1676-2022 డాక్యుమెంట్ మేరకు విక్రయించారు. ఈ సందర్భంగా కె.నాగప్ప, కె.వెంకటేష్ ఇద్దరి నుండి 1826/2022 మేరకు 2022 మే 17న హక్కు విడుదల చేశారు. తహశీల్దార్ 2021లో ఎన్‌ఒసి కోసం సబ్‌కలెక్టర్‌కు మరియు కలెక్టర్‌కు ప్రతిపాదన చేశారు. దీంతో అనెగ్జర్ 5-22ఎఎ-1ఇ నుండి జిఒ నెంబర్ 139 మేరకు 2022 నుండి మార్చి 24న తొలగించారు. అయితే దీనిని అనవసరంగా పెద్దది చేస్తున్నారని మెట్టు గోవిందురెడ్డి పేదల భూమిని కబ్జా చేస్తున్నారని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని వారిపై చట్టరీత్యా ఫిర్యాదు చేసి వారిని ఎటువంటి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తేలేదని వారు తెలిపారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ రంగనాయకులును వివరణ కోరగా పాలసముద్రం రెవెన్యూ పొలంలో 99 సర్వేనెంబర్‌లో తమకు హక్కు వుందని రత్నమ్మతో పాటు దాదాపు 7 మంది తమ కార్యాలయానికి వచ్చారని సదరు భూమి పట్టా భూమిగా మారిందని ఏదైనా సమస్య వుంటే కోర్టులో తేల్చుకోవాలని వారు తెలిపారు.

దివ్యాంగులకు రోబోటిక్ లెగ్స్ పంపిణీ

హిందూపురం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రోబోటిక్ లెగ్ అందచేసిన దృశ్యం

పట్టణంలోని మేళాపురంలో ఇరువురు దివ్యాంగులకు రోబోటిక్ లెగ్స్‌ను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, పూణేకు చెందిన శివప్రభ ట్రస్ట్ సంయుక్త ఆర్థిక సహకారంతో మేళాపురంకు చెందిన షేక్‌ఖాళి, పరిగి గొల్లపల్లి గోపాలప్పకు దాదాపు 2 లక్షల రూపాయల విలువైన రోబోటిక్ లెగ్స్‌ను ఫౌండేషన్ డైరెక్టర్ గంగాధర ప్రసాద్ వారికి అందచేశారు.

వీరనాగమ్మదేవాలయంలో విశేష పూజలు

అమరాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

దేవాలయంలో విశేష పూజల దృశ్యం

అమరాపురం మండలానికి చెందిన టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు వడ్డిగేరి గ్రామంలో వెలసిన శ్రీ వీరనాగమమ దేవాలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వక్ 3లిగ కన్వీనర్ పాండుగరప్ప, డైరెక్టర్లు జయరామప్ప, తిమ్మేగౌడ్, సత్యసాయి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహా, మడకశిర నియోజకవర్గ రైతు కార్యదర్శి దయానంద్, బిఎల్ఆర్ వీరకేతరాయ రామన్న, రవికుమార్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నదాన.. చంటి బిడ్డలకు దుస్తుల పంపిణీ

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రోగులకు భోజనం అందిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల నుంచి ఆసుపత్రిలో ప్రసవించిన చంటి బిడ్డలకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రోగులకు ఆసుపత్రికి వచ్చే వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. దాదాపుగా 200 మంది వరకు భోజన వసతి కల్పించామని, ఈ భోజన వసతి ఖర్చును లక్ష్మిమాధవి భరించారని శ్రీసత్యసాయి పెనుకొండ తాలూకా సేవాసమితిఅధ్యక్షులు శంకర్ తెలిపారు.

దేవాలయాలు మూసివేత

అమరాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

సూర్య గ్రహనం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని హేంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయ తలుపులు మూసివేసినట్లు ఆలయ అర్చకులు, దేవాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్లు తెలిపారు.బుధవారం స్వామి వారి దేవాలయంలో సంప్రోక్షణ తరువాత భక్తులకు యథావిధిగా పున: పూజలకు అనుమతిస్తామని ఆలయ అర్చకులు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

గోరంట్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిలో కారు - మోటర్‌సైకిల్ ఢీ కొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాటేపల్లి వెంకటరమణ (44) అనే వ్యక్తి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మంగళవారం సిఐ సుబ్బరాయుడు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. కాటేపల్లి వెంకటరమణ పాలసముద్రంలో సప్లయర్స్ షాపు నడుపుతూ తమ్మినాయనిపల్లి వద్దకు వెళుతుండగా బెంగుళూరు వెళుతున్న కారు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడగా పెనుకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం సవేరా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

విద్యుత్ దీపాల ఏర్పాటు

అగళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వార్త ప్రభావం

గత రెండు రోజుల క్రితం వెలగని విద్యుత్ దీపాల శీర్షికన వార్తలో వెలువడిన కథనానికి పంచాయితీ కార్యదర్శి వేణు, సర్పంచు రంగయ్య స్పందించారు. ఆర్‌జి హళ్లి పంచాయితీలో చెడిపోయిన వీధి దీపాలను మరమ్మత్తు చేయించారు. కొన్ని చోట్ల కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించడంతోపాటు చెడిన వాటిని మరమ్మత్తు చేయించినట్లుకార్యదర్శి వేణు తెలిపారు.

తాగునీరు ఇవ్వకపోతే ఎలా..?

- సమావేశంలో అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

తాగునీటి సమస్యపై మాట్లాడుతున్న కౌన్సిలర్ తయుబ

చైర్మన్‌ను నిలదీస్తున్న దర్గాపేట ప్రజలు

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నీళ్ల సమృద్ధిగా ఉన్నాయి.. ప్రజలు తాగడానికి నీరు అందించకపోతే ఎలా.. ? అని నగర పంచాయితీ అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. మంగళవారం నగర పంచాయితీ సమావేశ భవనంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం చైర్మన్ ఉమర్‌ఫరూక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మాణాలు చేశారు. అనంతరం నాలుగవ వార్డు కౌన్సిలర్ మహ్మద్ తయూబ్ మాట్లాడుతూ.. 4వ వార్డు పరిధిలో తాగు నీటి పైప్‌లైన్‌కు చిన్న సమస్య వచ్చిన 15 రోజుల నుంచి 20 రోజులు వరకు ప్రజలకు నీరు అందించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అధికారులపై మండి పడ్డారు. దర్గాపేట రోడ్డు విస్తరణలో ప్రజలు ఇల్లు పడగొట్టారని డ్రైనేజీ నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చైర్మన్, కమిషనర్‌ను నిలదీశారు. రెండు మూడు రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని వారికి కమిషనర్ చెప్పారు. తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని చైర్మన్ సమాధానమిచ్చారు. పలు వార్డుల్లో డ్రైనేజీ సమస్య ఉందని సమస్య పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ రామాంజినేయులు మాట్లాడుతూ. సిఫారం వద్ద పైపులేని పగిలిపోయి 20 రోజుల అవుతున్న మరమ్మత్తు చేయలేదని పలు మార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. వెంటనే పగిలిన పైపులు మరమ్మత్తు చేయిస్తామని తెలిపారు. ఈ సమావేంలో వైస్ చైర్మన్ సునీల్ కుమార్, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, రఘునాథ్‌రెడ్డి, గిరి, గీతా హనుమంతు తదితర కౌన్సిలర్లు నగర పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలో కదదలహల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రకుమార్తె నామకరణంతోపాటు తలనీలాలు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమీప కర్నాటక రాష్ట్రానికి చెందిన కరేకేతనహాళ్లి గ్రామంలో వెలసిన స్వారమ్మదేవి దేవాలయం నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్నాథ్, రాష్ట్ర దాసరి కమిటీ సభ్యుడు దాసరి రవి, గౌడీరప్ప, శివకుమార్, రంగప్ప, తిప్పేస్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ పంచాయతీ కనీ ్సనర్ నాగరాజు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్‌కుమార్, కౌన్సిలర్ తిమ్మరాజు, వెంకటరాజుల, బద్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్ర కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు సన్మానం చేశారు.

సొంత నిధులతో బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేయించిన వైఎస్.జనార్ధన్‌రెడ్డి

మడకశిర అక్టోబర్ 25 ప్రభాతవార్త

బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేయిస్తున్న జనార్ధన్‌రెడ్డి

గత మూడు నెలలుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా వాగులు వంకలు చెరువులు నిండి భక్తరపల్లి జిల్లడగుంట మలుపు వద్ద కల్వర్టు మీదుగా నీరు ఏరులై పారుతుండడంతో భక్తరపల్లి జిల్లడగుంట నుండి మడక శిరకు రాకపోకలు నిలిచి పోవడంతో నిత్యావసరసరుకులు వైద్య సదుపాయాలు లేక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉపాధ్యాయులకు రాకపోకలు లేక దాదాపుగా 3నెలల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంటే వారి ఇబ్బందులను గుర్తించిన వైబి.హళ్ళి వైఎస్ జనార్ధన్‌రెడ్డి స్పందించి మంగళవారం కంకరతో ఇసుక మూట్లతో గుంతలను పూడ్చి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో సుజీష్‌రెడ్డి దత్తా, హనుమంతులు సహకరించారు.

లేపాక్షి ఆలయం మూసివేత

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆలయానికి తలుపులు వేస్తున్న అర్చకులు

పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయం తలుపులను మంగళవారం ఉదయం మూసివేశారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి ఆలయం శుద్ధి చేసిన అనంతరం అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ నరసింహమూర్తి తెలిపారు.

కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు

రోడ్డు మరమ్మతు చేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

లేపాక్షి మండలం మానేపల్లిచెరువు కట్ట కింద వున్న బిటి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. దీంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలు లేక విద్యార్థులు బడులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇది వరకే విద్యార్థి సంఘాల నాయకులు కూడా రోడ్డు మరమ్మతు చేయాలని అధికారులకు విన్నవించారు. అయితే ఈ విషయాన్ని సోమవారం గ్రామ సర్పంచు నిర్మల దృష్టికి వీరు తీసుకెళ్లడంతో ఆమె స్పందించి జెసిబిని సమకూర్చి ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్లడానికి, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి రోడ్డు మరమ్మతు చేయించారు. దీంతో ఆటో డ్రైవర్లు, విద్యార్థులు గ్రామ సర్పంచుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

నేడు వాహనాల బహిరంగ వేలాలు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన 13 ద్విచక్రవాహనాలతోపాటు ఒక ఆటోను ఈనెల 26వ తేదీన (నేడు) ఉదయం 11 గంటలకు స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలాల్లో పాల్గొనదలచినవారు 5,000 రూపాయలు ధరావతు రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో వ్యాసరచన పోటీలు

పుట్టపర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్‌పి

శ్రీసత్యసాయి జిల్లాలో పోలీసుల అమర వీరుల వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31వ తేది వరకు కొనసాగుతున్న సందర్భంగా మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలను అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్ పర్యవేక్షించారు. 26వ తేది బుధవారం రోజున పోలీస్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్ కోరారు.

కన్నులపండువగా దీపోత్సవ వేడుకలు

ఓం ఆకారంలో దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో కన్నుల పండువగా లక్షదీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఓం ఆకారంలో దీపాలను వెలిగించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని పురవీధులలో దీపకాంతులతో సాయినామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. ప్రశాంతి నిలయంలో దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, బాలబాలికలు పాల్గొన్నారు.

పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

బుక్కపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

మండల పరిధిలోని గూనిపల్లి గ్రామంలోని గ్రామీణ పశువైద్య శాలను ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్ర శేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యనరాయాణ, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రతాప్ నాయుడు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న బోగ నరేష్

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తకోట గ్రామానికి చెందిన జంపన రామన్న (50) అనే రైతు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందడంతో ఆ విషయం తెలుసుకున్న అగ్రహారం గ్రామానికి చెందిన జనసైనికుడు మరియు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బోగ నరేష్ రూ.5 వేల ఆర్థిక సమాయం అందించారు. ఈ మేరకు ఆయన తమ మిత్రులతో కలసి రైతు భార్యకు ఆ మొత్తాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తంగం శెఖర్, బోగ నరసింహా, బి.చరణ్, బి.మారుతి, టి.నందు పాల్గొన్నారు.

వివాహిత మహిళ అదృశ్యం

కొత్తచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మంగమ్మ(ఫైల్‌ఫోటో)

కొత్తచెరువు మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయం సమీపంలో నివాసముంటున్న వడ్డె మల్లెవారి రామకృష్ణ భార్య వడ్డె మల్లెవారి మంగమ్మ (40) అదృశ్యమైనట్లు కొత్తచెరువు పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. భర్త చెప్పిన వివరాల మేరకు మంగమ్మ మానసిక ఆరోగ్య పరిస్థితి గత నాలుగు సంవత్సరాల నుండి సరిగా లేదని, ఈ నెల 21వ తేది ఉదయం 07:00 గంటల సమయంలో బిసి కాలనీలో ఉన్న తమ అక్క ఇంటికి వెళుతున్నానని చెప్పి ఎక్కడికో వెళ్ళిందని, కొత్తచెరువు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తచెరువు ఎస్ఐ లింగన్న తెలియజేశారు.

ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రచారం చేస్తున్న నాయకులు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని స్థానిక జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, వైస్ ఎంపిపి అంజిరెడ్డి, నాయకులు బోర్ల అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి సోదరులు శివారెడ్డి, జయసింహారెడ్డిలు మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లేపాక్షిలోని ఎంఆర్‌సి, ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల ఆవరణలో ప్రచారం చేశారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా వసతులు

డి.హిరేహాళ్ అక్టోబరు 25 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయన తరువాత విద్యాభివృద్ధికి పెద్దపీటవేసి కార్పొరేట్ సంస్థలకు ధీటుగా అన్ని వసతులు కల్పించారని సర్పంచు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ సచివాలయంలో జగనన్న విద్యాదీవెన మూడవ విడత కాలేజీ ఫీజు అందుకున్న విద్యార్థుల తల్లుల నుండి బయోమెట్రిక్ అక్నాలెడ్జ్‌మెంటు తీసుకోవడానికి సచివాలయ సిబ్బంది, వలంటీర్లుతో కలసి సర్పంచు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కింద మన గ్రామంలోని వాద్యాలయం అదనపు గదల నిర్మాణంకు జగనన్న ప్రభుత్వం రూ.1కోటి నిధులు మంజూరు చేశారని అందులో బాగంగా రూ.24లక్షల నిధులతో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. విద్యా దీవెన పథకం విద్యార్థులకు ఒక వరమని విద్యార్థుల తల్లిదండ్రులు జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా బాల-బాలికలన్న తారతమ్యం లేకుండ తమ పిల్లలను పాఠశాలలకు పంపి ఉన్నత యదువులు చదివించి పథకంను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు వారికి సూచించారు.

అభాగ్యునికి గోనుగుంట్ల ఆర్థిక సాయం

ధర్మవరం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆర్థికసాయం చేస్తున్న గోనుగుంట్ల

పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కొంత కాలం కిందట రైలు ప్రమాదంలో తన రెండు కాళ్లు పొగొట్టుకున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న ఆయనకు జైపూర్ నుండి పెట్టుడు కాళ్ళు ఏర్పాటుకు అవకాశం వచ్చింది. అయితే ప్రయాణ ఖర్చులకు డబ్బులు లేక మిన్నకుండిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.10వేలు ఆర్థిక సాయం చేశాడు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

రైతు పండించాడు.. దొంగలు దోచుకెళ్లారు

బత్తలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఇంటిలో చిందరవందరగా పడేసిన వస్తువులు

ఖరీఫ్ సీజనులో రైతు సాగు చేసి శ్రమించి పండించిన పంట అమ్మగా వచ్చిన డబ్బును దొంగలు దోచుకెళ్లారు. వివరాలలోకి వెళితే మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన పామళ్ల ఆదెపన ఇంటి తాళాన్ని ఆదివారం రాత్రి దుండగులు బద్దలుగొట్టి రూ. 55వేల నగదుతో పాటు వెండి కాళ్లపట్టీలు, బంగారు చెవి మాటీలను ఎత్తుకెళ్లారు. ఆదెప్ప తన పొలంలో పండిన వేరుశనగ కాయలు 30బస్తాలు అమ్మగా వచ్చిన నగదును తన ఇంటిలో వుంచాడు. కోడలు గర్భవతి కావడంతో ఆమెను ఆదివారం సాయంత్రం ఆర్డీటి ఆసపత్రికి కాన్పుకోసం తన భార్య యల్లమ్మతో కలసి తీసుకువచ్చారు. తిరిగి 10గంటల సమయంలో గ్రామానికి చేరుకున్నారు. ఆలస్యం అయిందని తనకు వున్న పాత ఇంటిలో పడుకున్నారు. సోమవారం ఉదయం భార్య యల్లమ్మ కొత్త ఇంటికి వెళ్లగా ఇంటి తలుపులు తెరచి వుండడం, బీరువా పగులగొట్టి వుండడంతో కేకలు వేశారు. గ్రామస్థులు పోలీసులకు తెలపడంతో వారు గ్రామానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు. ఆదెప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే ఆదెప్ప కుమారుడు అప్పస్వామి ఇటీవలే ఉరి వేసుకుని మృతిచెందాడు.

ఉరివేసుకుని యువకుడు మృతి

బత్తలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మృతి చెందిన వరుణ్‌తేజ్

మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో నివాసముంటున్న డ్రైవర్ లక్ష్మినారాయణ, శ్రీజ దంపతులకు ఒక కుమారుడు, కూతురు వున్నారు. కుమారుడు వరుణ్‌తేజ్(30) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. తల్లి శ్రీజకు పెరాలిసిస్ వుండడంతో ఇంటివద్దనే వుంటూ వర్క్‌ఫ్రం హోమ్ చేస్తున్నాడు. మంగళవారం ఇంట్లోని హుక్కుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు స్నేహితులకు ఫోన్ ద్వారా తెలపడంతో వారు ఇంటికి వచ్చి తలుపులు పగులగొట్టి కాపాడే ప్రయత్నంలో ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్యతో పాటు 9నెలల కుమారుడు వున్నట్లు పోలీసులు తెలిపారు.

నర్సరీలో అగ్నిప్రమాదం.. లక్ష ఆస్తినష్టం

కనగానపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నర్సరీలో కాలిపోయిన మొక్కలు, పరికరాలు

మండలంలోని మామిళ్ల పల్లి గ్రామంలో సోమవారం రాత్రి దీపావళి పండుగ కావడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు టపాసులు కాల్చడంతో పూసల రామ్మోహన్ నర్సరీ నిర్వహకునికి చెందిన పరికరాలు, టమాట మొక్కలు, కాలిపోయి దాదాపు లక్ష రూపాయల ఆస్

03ATP25_03ATP25.qxd 25-10-2022 PM 11:44 Page 1

పోలీసుశాఖ స్టడీ సెంటర్ అనతి కాలంలోనే మంచి ఫలితాలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న పోలీసు లైబ్రెరీ కమ్ కాంపిటీవ్ ఎగ్జామ్ స్టడీ సెంటర్ అనతి కాలంలోనే మంచి ఫలితాలు సాధించాయి. ఈ కాంపిటిటివ్ ఎగ్జామ్స్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్న అభ్య ర్థుల్లో 16 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన పోలీస్‌రి క్రూట్ మెంట్‌లో కానిస్టేబుళ్లు, ఎస్సై పరీక్షల్లో అర్హత సాధజంచారు. ఎంపిడిఓ ఉద్యోగానికి ఒక అభ్యర్థి సెలక్ట్ అయ్యారు. ఇంకొకరు ఎస్‌బిఐ క్లర్క్‌గా ఉద్యోగం తెచ్చుకుని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గంలో పనిచేస్తున్నారు. ఇంకొకరు ఐఎఎస్ (సివిల్స్) ప్రిలిమ్స్ పరీక్షో పాసై మెయిన్స్ ప్రిపరేషణ్‌లో ఉన్నారు. మరో ఇద్దరు ప్రొబేషనర్ ఆఫీసర్ల ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యారు. జిల్లా ఎస్పీ పక్కిరప్ప కాగినెల్లి మంచి సంకల్పంతో గత డిసెంబర్ 24న పోలీస్ లైబ్రేరీ కమ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్‌ను ప్రారంభించి అతి తక్కువ సమయంలోనే పదుల సంఖ్యల్లో నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసు శాఖకు కృతజ్ఞతలు : శివశంకర్ : మాది గుత్తి మండలం గాంధీ నగర్ గ్రామం, ఇటీవలే నాకు బ్యాంకు ఉద్యోగం వచ్చింది. జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న పోలీస్ లైబ్రేరీ కమ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్‌లో గత ఆరు నెలలుగా చదువుతూ పరీక్షలు ప్రిపేర్ అయ్యాను, ఇక్కడ అన్ని రకాల పుస్తకాలు, పరీక్షలు రాయడానికి కంప్యూటర్లు ఉన్నాయి. ఇవన్నీ నాకు బాగా ఉపయోగపడ్డాయి. సిబ్బంది సహకారం బాగా లభించింది. జిల్లా ఎస్పీ, రాష్ట్ర డిజిపి, ఇక్కడ పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు.

సాయిమనోజ్, శివశంకర్

నాకు చాలా సంతోషంగా ఉంది : సాయి మనోహర్ : ఇటీవలే నేను గ్రూప్-1 సర్వీసెస్ (2022)క్లియర్ చేశాను. ఎంపిడిఓగా పనిచేస్తున్నాను. జిల్లా ఎస్పీ పక్కిరప్ప కాగినెల్లి తీసుకున్న చొరవ వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఆశావహులు కావచ్చు, పోలీసు పిల్లలు కావచ్చు. ఇలా ఎవరైనా స్వేచ్ఛగా ఉచితంగా ఇక్కడి జిల్లా పోలీసు లైబ్రేరీ కమ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్‌లో చదువుకోవచ్చు. నేను అలానే చదువకుని ప్రిపేర్ అ య్యా ను, నాకు బాగా ఉపయోగపడింది. ఇంటర్వ్యూకు ముందు బాగా ఇక్కడి నుంచే ప్రిపేర్ అయ్యాను. ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు.

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 27న ప్రాంగణ నియామకాలు

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక రుద్రంపేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 27వ తేదిన హెటిరో డ్రగ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రాంగణ నియామకాలలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే పివికెకె ఐటి కళాశాలలో ఈ నెల 27వ తేదిన హెటిరో డ్రగ్స్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఆర్, ప్రొటెక్షన్ క్యూఏ, క్యూసి, ఆర్‌అండ్‌డి విభాగాల్లో నియామకాలు నిర్వహిస్తున్నామని, దీనికి గానూ ఎంబిఏలో హెచ్ఆర్ తీసుకున్న వారు, బిఎస్సీ కెమెస్ట్రీ, ఎమ్మెల్సీ కెమిస్ట్రీ, బిఫార్మసీ కోర్సులు 2020.21, 22లో పూర్తి చేసుకున్న విద్యార్థులు అర్హులని, వీరికి ఆన్‌లైన్ వ్రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండ్‌ల ద్వారా ఎంపిక జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు 27వ తేది ఉదయం 9 గంటలకు పివికెకె ఇంజినీరింగ్ కళాశాల తమ సర్టిఫికెట్స్ జిరాక్స్, రెజ్యుమేతో హాజరు కావాలని ప్రాంగణ నియామక అధికారి డా.భానుకిరణ్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు తదితరులు సూచించారు.

చంద్రబాబు నాయుడు కొట్టాల వంకకు పోవు రోడ్డు మరమ్మతు

అనంతపురం రూరల్, అక్టోబర్25ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ పరిధిలోని చంద్రబాబు నాయుడు కొట్టాలకు పోవు రోడ్డుకు ఉన్న వంక ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోవడంతో గ్రామం నుంచి టౌన్‌కు టౌన్ నుంచి గ్రామానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారి ఇబ్బందులు పడుతుం డడంతో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి స్పందించి తెగిపోయిన వంకకు పైపులు వేయించి వాటిపైన మట్టిని తోలించి తెగిపోయిన వంకను రోడ్డు మరమ్మతులు చేయించారు.

రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బాణాసంచా దుకాణాలపై తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం క్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లోని బాణాసంచా దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా టపాసుల ప్యాకేజీలపై తయారీ దారుని పూర్తిచిరునామా, తయారైన నెల, సంవత్సరం, ఎంఆర్‌పి, వినియోగదారుడు ఫిర్యాదు చేయుటకు ఉండవలసిన పేరు,చిరునామా, ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడి తదతర చట్టపరమైన వివరాలు ముద్రించకపోవడంపై మొత్తం 19 కేసులు నమోదుచేసి 12 కేసులకు గాను 48వేలు జరిమానా విధించడం జరిగింది. ఇంకనూ 6 కేసులు పెండింగ్‌లో ఉన్నావి. తనిఖీల్లో ఎన్.స్వామి, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, అనంతపుంర, పుట్టపర్తి జిల్లాలు, ఎం.మహ్మద్ గౌస్, ఇన్‌స్ట్రక్టర్, లీగల్ మెట్రాలజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి - అప్పుస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

.ప్రభుత్వం నుంచి రావాల్సిన డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని అదే విధంగా రావాల్సిన కొత్త డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఎఫ్ లోన్, ఏపిఎల్ లోన్ల బకాయిలను విడుదల చేయాలి, ఫేస్‌యాప్ సడలించి సమయాన్ని పరిగణలోకి తీసుకుని షోకాజ్ నోటీసులు ఇచ్చి ఉపాధ్యాయులకు వెనక్కి తీసుకోవాలని బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లా వ్యాప్తగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విద్యా ర్థు లకు మారుతున్న కాలంలో పోలీసు పాత్ర అనే అంశంపై వ్యాస రచనలు, వక్తృత్వపు పోటీ లు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారో త్సవాలలో భాగంగా పాఠ శాల లు, కళాకారులు వెళ్లి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు.

పోటీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

పి.చంద్రశేఖర్ మృతికి సంతాపం

అనంతపురం క్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన ఆకస్మికంగా మృతి చెందిన పి.చంద్రశేఖర్ ఆకస్మి కంగా మృతికి సహచర సిబ్బంది 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్ర దేశ్‌రాష్ట్ర పోలీస్ మినిస్టీరి యల్ స్టాఫ్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ ఆధ్వర్యంలో ఏఓ శకంర్, వివిధ విభాగల సూపరింటెండెంట్లు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశమై తమతో సన్నిహజతంగా మెలిగిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. చంద్రశేఖర్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

పి.చంద్రశేఖర్ మృతికి మౌనం పాటించి, సంతాపం వ్యక్తం చేస్తున్న సిబ్బంది

ఉద్యోగుల 62 సంవత్సరాల జీవోపై ప్రభుత్వం స్పష్ట ఇవ్వాలి - బిసి ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు

ఎస్కేయూ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో యూనివర్సిటీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సం వత్సరాలపెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరావు పేర్కొన్నారు. ఎస్కేయూలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం యూనివర్సిటీ ఉద్యోగుల వయస్సు పెంపు నిర్ణయంపై ఏ నిర్ణయం తీసుకోకుండా కాల యాపన చేస్తోందన్నారు. కొన్ని విభాగాల ఉద్యోగులకు వయస్సు పెంపుపై నిర్ణయం తీసుకుని, వర్సిటీ ఉద్యోగులకు మొండిచేయి చూపడం తగదన్నా రు. వెంటనే ప్రభుత్వం జీవో జారీ చేయాలన్నారు. ఈ మధ్య కాలంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పెన్షన్ పిక్స్ కాక సతమతమవుతున్నారని, వెంటనే ప్రభుత్వం జీఓ విడుదల చేస్తే బాగుంటుందన్నారు.

లక్ష్మణరావు

పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కమ్మురి నాగరాజు - వాల్మీకి సంఘాలు ఏకగ్రీవ తీర్మానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆదివారం అనంతపురం రుద్రంపేటలోని వాల్మీకి భవన్‌లో జరిగిన వాల్మీకి సంఘాల సమావేశంలో రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కమ్మూరు నాగరాజును ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. జిల్లాలోని ప్రతి బోయ, వాల్మీకి పట్టభద్రులు ముందుగా ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ వాల్మీకి గెలుపుకు కృషి చేయాలని నియోజకవర్గ కమిటీలు కృషి చేయాలని కోరడం జరిగింది.

ఎమ్మెల్సీ అభ్యర్థిని తీర్మానిస్తున్న వాల్మీకి సంఘం నేతలు

ప్రభుత్వ ఆదేశాలు తప్పక పాటించాలి - డిఎల్‌పిఓ బాలాజీ

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త : నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలు తప్పక పాటించాలని డిఎల్‌పిఓ బాలాజీ సర్పంచ్‌లకు స్పష్టం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో మంగళవారం డిఎల్‌పిఓ, ఎంపిడిఓ పోలప్పలు సర్పంచ్‌లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిదుల్లో కరెంటు బిల్లులు, క్లాప్ మిత్రలకు జీతాలు తప్పనిసరిగా చెల్లించాలన్నారు. ఈ సందర్భంలో సర్పంచ్‌లు మా ట్లాడుతూ గ్రామాల్లో బోరుమోటార్ల మరమత్తులకు, ఇతరత్రా పనులకు చేసిన బిల్లులు క్లియర్ చేయాలన్నారు. కరెంటు చార్జీలు, క్లాప్ మిత్రలకు జీతాలు చెల్లిస్తే మేము గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేపట్టాలని వాపో యారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎల్ఎ ఓకు అందచేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు గోవిందు, శంకర్‌రెడ్డి, పఠాన్ అబిదారఫిక్, షేక్ షాజియామజీద్, మాకం వెంకటరమణప్ప, చిట్వేల్ బాబాఫకృద్దీన్, ఈఓఆర్‌డి రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

వినూత్నంగా దీపావళి పర్వదిన వేడుకలు

అనంతపురం అక్టోబర్ 26 (ప్రభాతవార్త)

జిల్లా ఎస్సీ కాగినేపల్లి పక్కిరప్ప ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా తాడిపత్రి సబ్ డివిజన్‌లో దీపావళి పర్వదినాన్ని వినూతన్న రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి డివిజన్ పరిధిలోని యాడికి కస్తూర్బా బాలికల పాఠశాలలో నిర్వహించిన వేడు కలకు తాడిపత్రి డిఎస్పీ వీఎన్. కె. చైతన్య, ఎస్ఐ పి. వెంకటేశ్వర్లు, యాడికి పిఎస్ సిబ్బంది పాల్గొని దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపి పంక్తి భోజనం చేశారు. పోలీసులను కుటుంబ సభ్యులుగా భావించి తమ సహకారం తీసుకోవాలని పోలీసు శాఖ ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పట్టుభద్రుల ఎంఎల్‌సి ఓటుకు పేరు నమోదుచేసుకోండి

ఆత్మకూరు,అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాయలసీమ పట్టుభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటువేసేందుకు పేరు నమోదు చేసు కొనువలెనని హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి మంగళవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో డిగ్రీ, యంసిఏ, యంబిఏ, బీటెక్, 20 19 అక్టోబర్‌లో పూర్తిచేసిన వారు రాప్తాడు నియోజకవర్గంలో పట్టుభద్రులు నవంబర్ 6వ తేది లోపు ఓటు నమోదు చేసుకోవాలని శశాంక్‌చౌదరి తెలియపరిచారు. పట్టుభద్రులు ఆన్లైన్‌లోను, తహశీల్దార్,యం పిడిఓ, ఆర్‌డిఓ,కలెక్టర్ కార్యాలయంలో కూడా నమోదు చేసుకోవ చన్నారు.కావున ప్రతి విద్యావంతుడు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అక్కుల ప్ప,రాందాసు,ఎన్‌బికె ప్యాన్స్ మండల అధ్యక్షులు పూల ఓబుళపతి,కందుల ఓబుళపతి,తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిస్తున్న శశాంక్‌చౌదరి

14వ రోజుకు చేరిన సత్యసాయి వాటర్ సిబ్బంది రిలే నిరాహార దీక్షలు

ఆత్మకూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త

సత్యసాయి వాటర్ సప్లై కార్మికులకు తమకు రావలసిన బకాయిలను,సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ 14 రోజులుగా రిలే నిరా హార దీక్షలు చేపట్టుతున్నామని ఆంథోనిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి వాటర్ సప్లై స్కీంలో సిబ్బంది 572 మంది కార్మికులు 23 సంవత్సరాలుగా విధులు నిర్వ హిస్తున్నామన్నారు. పగలు, రాత్రనక పనిచేయుచున్నామన్నారు.గత సంవత్సర కాలంలో నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో,ప్రస్తుత ఇస్తున్న జీతాలు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బకాయిపడ్డ 3 నెలలు వేతనాలు,పెడింగ్ ఇఎస్ఇ,గ్రాట్యు టి,బోనస్ వంటివి ఇవ్వాలని కోరుతూ గత 14వ రోజులుగా రిలే నిరహర దీక్షలు చేస్తు న్నమన్నారు.26వ తేదిన అనంతపురం ప్రెస్‌కట్లలో అన్ని ట్రేడ్ యూని యన్లతో రౌండు టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాట్లు తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చే నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ,ఎర్రిస్వామి, శివన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష చేస్తున్న సత్యసాయి వాటర్ సప్లై సిబ్బంది

ఆకులేడులో పట్టభద్రుల ఓటరు నమోదు

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆకులేడు గ్రామ పంచాయితీలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ అధజష్టానం భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని నియమించడం జరిగిందని, కావున ఆకులేడు గ్రామ పంచాయితీలోని ప్రతి ఒక్క పట్టభ ద్రున్నిఓటరుగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, గోగుల నాగభూషణ, అనంత చౌదరి, ఎం.ఆదినారాయణ, బిసి సెల్ అధికార ప్రతినిది బండి పరుశురామ్, వడ్డే పవన్, వడ్డే నాగరాజు, అంక్బర్, నారాయణ, జంగంశెట్టి నవీన్, చిన్న ఓబులేసు, రామ్‌కొండ ఉద్దినప్ప, ముస్కిన్, రామాంజినేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

ఓటరు నమోదు రషీదు అందిస్తున్న దండు శ్రీనివాసులు

మద్యం మత్తులో మునిగి తేలిన టపాసుల విక్రయదారులు

- పోలీసుల రంగప్రవేశం చేసి అరెస్ట్ చేసిన వైనం

- నిబంధనలపై సమావేశం నిర్వహించని రెవెన్యూశాఖ

కదిరి టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో టపాసుల విక్రయ దారులు మద్యం మత్తులో మునిగితేలినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా బాలుర పాఠశాల మైదానంలో సుమారు 20 బాణాసంచా దుకాణాలు వెలశాయి. మూడు రోజుల పాటు టపాసుల విక్రయాలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో దీపావళికి ముందు రోజున ఓ టపాసు దుకాణానికి చెందిన నిర్వాహకులతో పాటు మరికొందరు అక్కడే మందు బాటిళ్లను ఓపెన్ చేసి పీకల దాకా మద్యాన్ని సేవించి దర్జాగా సిగరెట్లు కూడా కాలుస్తూ హల్ చల్ చేసినట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. అసలే టపాసుల దుకాణం ఆపై మద్యం సేవన, చేస్తున్న వ్యక్తుల నడుమ ధాం, ధూం అని పేలే పఠాకులు ఉన్నాయి.

వీరు చేస్తున్న కోతి చేష్టలవల్ల మిగతా దుకాణ దారులకు కూడా ప్రమాదం పొంచి ఉందన్న సంగతిని కూడా విస్మరించి సిగరెట్లను కాల్చడం ఎంత వరకూ సమంజసంమోనన్న విమర్శలు వెల్లువె త్తుతున్నాయి సిగరెట్ నిప్పురవ్వల కారణంగా ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే మొత్తం బాణాసంచా దుకాణాలు దగ్ధం అయ్యే పరిస్థితి నెలకొంది. జరుగు తున్న ఈ తంతును వారు చేస్తున్న నిర్వాకాన్ని కొంత మంది సమాజ హితు లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసు అధికారులు రంగప్రవేశం చేసి దుకాణాన్ని సీజ్ చేశారు. ఈ తతంగం అంతా ఒక ఎత్తు అయితే దీపావళి పండుగ సమీపిస్తున్న తరుణంలో రెవెనూ, పోలీస్, ఫైర్ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది లైసెన్స్ దారులతో ఆర్డీఓ కార్యాలయంలో తప్పనిసరిగా సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ దఫా అలాంటి సమావేశమేమి నిర్వహించక పోవడంతో టపా సుల విక్రయ దారులకు అడ్డూ అదుపు లేకుండా పోయిం ద న్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మరీ ముఖ్యంగా పాకి స్తాన్‌పై ఇండియా మ్యాచ్ గెలిచిందన్న జోరులో ఆ టపాసుల దుకాణం నిర్వ హకుడు మిత్రుల ందరితో కలిసి మద్యంలో మునిగితేలినట్లు తెలుస్తోంది. వీరి మూలంగా అక్కడ ఎదైనా ప్రమాదం సంభవించినట్లయితే రెవెనూ , పోలీసు, అగ్నిమాపక శాఖలు బాధ్య త వహించాల్సి ఉంటుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల మేరకు కొంత మేర మాత్రమే సరుకు ఉంచాలి. మిగతా సరుకు ఎక్కడో దూరాన ఉన్న గోడౌన్‌లో నిల్వ ఉంచుకుని అక్కడ నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధనలు పాటించిన పాపాన పోలేదు. ఒకొ్క దుకాణంలో ఒక లారీకి పైగా సరుకు కనిపించిందంటే ఏ మేరకు అధికారుల పర్యవేక్షణ కొరవడి ఉందో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు.

మద్యం సేవిస్తున్న నిర్వాహకులు

నిర్వాహకులను విచారిస్తున్న పోలీసులు

పామిడిలో చాంద్ గ్యారెజ్ దగ్ధం

- పూర్తిగా దగ్ధమైన స్పేర్‌పార్ట్స్, ద్విచక్రవాహనాలు - రూ.70 లక్షల ఆస్థినష్టమని వాపోతున్న బాదితుడు చాంద్‌బాషా - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తాడిపత్రి డిఎస్పీ చైతన్య

పామిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పామిడి కొత్తబస్టాండ్ సమీపంలోని చాంద్ గ్యారెజ్ దగ్ధమైన సంఘటన మంగళవారం వేకువజామున చోటుచేసుకుంది. గ్యారెజ్‌లో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడటం ద్విచ క్రవాహనాల పెట్రోల్ ట్యాంకులు పేలిపోయి బారీగా శబ్దాలు రావటంతో సమీపప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించి పొగలు కమ్ముకోవటంతో సమీపప్రాంత వాసులు గ్యారెజ్ నిర్వాహకులు చాంద్‌బాషా తెలియజేయగా వెంటనే అక్క డకు చేరుకున్న ఆయన సమీపప్రాంత వాసులు మంటలను ఆర్పేందుకు చేసిన ప్రయత్నం ఫలించకపోవటంతో ట్రాన్స్-కో ఏఈ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. గ్యారెజ్‌లోని స్పేర్‌పార్ట్స్, ద్విచక్రవా హనాలు దగ్ధమవుతున్నాయని విలపించిన బాదితుడు చాంద్‌బాషా వాటిని బయటకు తీసుకొచ్చేందుకు ఎగిసిపడుతున్న మంటలను సైతం లెక్కచేయ కుండా లోనికి వెళ్ళేందుకు ప్రయత్నించగా స్థానికులు వారించారు. ట్రాన్స్-కో వారు విధ్యుత్ సరఫరాలను నిలిపివేటం అంతలో అక్కడికి ఫైరింజన్ చేరుకోగా అగ్నిమాపక సిబ్బంది మండలను అదుపులోకి తీసుకురాగా అప్పటికే గ్యారెజ్‌లోని ద్విచక్ర వాహనాలు, స్పేర్‌పార్ట్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. గుర్తుతెలియని వ్య క్తులు నిప్పంటించనటం ద్వార సంఘటన చోటుచేసుకుందని, షాట్‌సర్క్యూ ట్‌కు అవకాశం లేదని తెలియజేసిన బాది తుడు చాంద్‌బాషా గ్యారెజ్‌లో మంటలు వ్యాపించాయని సమీపప్రాంత వా సులు చెప్పటంతో ఇక్కడకు చేరుకున్నానని అప్పటికే గ్యారెజ్ పూరిగా దగ్ధమైందని వాపోతూ రూ.70 లక్షల స్పేర్‌పార్ట్స్, దాదాపు రూ.5 లక్షల విలువచేసే 21 ద్విచక్రవాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయని కన్నీటిపర్యంతం చెందాడు. విషయం తెలుసుకున్న తాడిపత్రి డిఎస్పీ చైతన్య, స్థానిక ట్రాన్స్-కో ఏఈ మధుసూదన్, ఆర్ఐ క్రాంతికుమార్, విఆర్ఓలు బాగ్య లక్ష్మి, సునీత సంఘటనా స్థలాన్ని పరిశీ లించారు. అసలు సంఘటన ఎలా జరిగింది.. నీకు ఎవరిపైనైనా అనుమానం ఉందా.. గ్యారెజ్ దగ్ధమై ఎంత నష్టం వాటిల్లింది.. దగ్ధమైన స్పేర్‌పార్ట్స్, ద్విచక్రవాహనాలకు సం బందించిన బిల్లులు ఉన్నాయా.. అంటూ డిఎస్పీ చైతన్య బాదితుడు చాంద్‌బాషాను ప్రశ్నిస్తూ ఆందోళన వద్దు విచారించి న్యాయం చేస్తామని తెలిపారు. అంతకు ముందు సంఘటనా స్థలాన్ని వేర్వేరుగా పరిశీలించిన ఏడిసిసిబి మాజీవైర్మెన్ పామిడి వీరాం జనేయులు, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీవైర్మెన్ పెమ్మకచెన్నకేశవరెడ్డిలు ఆందోళన చెందవద్దు ధైర్యంగా ఉండాలని బాదితుడు చాంద్‌బాషాకు సూచిం చిన వారు జరిగిన సంఘటనపై విచారించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. బాదితుడు చాంద్‌బాషా అందిం చనున్న పిర్యాదు మేరకు రెవెన్యూ, ట్రాన్స్-కో, అగ్నిమా పక శాఖల అధికారుల నివేదిక ఆధారంగా గ్యారెజ్ దగ్ధమైన సంఘటనకు కారలకులె వరు.. గ్యారెజ్, స్పేర్‌పార్ట్స్, ద్విచక్ర వాహనాల దగ్ధం కారణంగా జరిగిన ఆస్థినష్టమెంత.. అన్నది ప

04ATP25_04ATP25.qxd 25-10-2022 PM 11:45 Page 1

అభివద్ధే దేయం.. అదే జగనన్న నినాదం

- సంక్షేమ ఫలాలతో ప్రతి ఇంటా ఆనందం - గడపగడపలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

సోమందేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని, అభివిద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని వెలిదడకల, పెద్దిరెడ్డిపల్లి, పత్తికుంట పల్లి గ్రామాల్లో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ది అందుతున్న వైనంపై ఆరాతీస్తూ అందని వారికి పథకాలు అందేలా అధికారులను ఆదేశిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముడిదడకలో విలేకర్లతో శంకర్ నారాయణ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలలో ప్రతి ఇ ల్లూ సంతోషంగా ఉండాలని తమ అధినేత ఆకాంక్ష అన్నారు. మన పథ కాలు పలురాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారాయన్నారు. పరిపాలనలో కొత్తపుంతలు తొక్కిస్తూ నిత్యం ప్రజలతో ఏదో ఒక కార్యక్రమంలో మమేక మవుతూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ వారిని అభివృద్ధి వైపు నడిపించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచు నిర్మలమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

ఐఐటి విద్యార్థికి మిల్క్‌డెయిరీ ఆపన్న హస్తం

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

లెఫ్ట్ టూ రైట్ గాయత్రి మిల్క్ డెయిరీ ప్రమోటర్స్ నిత్యానందరెడ్డి, సూర్య నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు ఐఐటిలో ర్యాంక్ 1330 సాధించిన సీటు సంపాదించిన మోహన కృష్ణ తల్లి జె.వరలక్ష్మికి రూ.70 వేలు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతులు మీదుగా అందజేయిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోహనకృష్ణ హమాలీ పనులు చేసుకునే కుటుంబం నుంచి వచ్చి కష్టపడి సీటు సీటు సాధించారన్నారు. ఈ సందర్భంగా వైకాపా జనరల్ సెక్రెటరీ చామలూరు రాజగోపాల్, జిల్లా ఇండస్ట్రీస్ జిఎండి నాగరాజురావులు విద్యార్థిని బాగా చదివించాలని సూచించారు.

విద్యార్థి తల్లికి చెక్కును అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

సీఎంను కలిసిన ఏక సభ్య కమిషన్ సభ్యులు

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏక సభ్య కమిష న్‌ను నియమించారు. ఈ సంద ర్భంగా మంగళవారం సభ్యుని గా నియమించిన మాజీ ఐఎఎస్ శ్యామూల్ ఆనంద్‌కుమార్ ముఖ్య మంత్రిని మర్యాద పూర్వ కం గా కలిశారు.

సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఏకసభ్యకమిషన్ సభ్యులు

దీపావళి పర్వదినాన జోగినిల ఇంట కాంతులు నింపిన ఎస్పీ

- ఎన్నో ఏళ్లుగా అంధకారంలో జీవిస్తున్న జోగినిల ఇళ్లల్లో శాశ్వత ప్రాతిపదికన కరెంటుసౌకర్యం - శెట్టూరుస్టేషన్ తనిఖీ అనంతరం జోగినీలతో పండుగ సంబరాల్లో ఎస్పీ

అనంతపురం క్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

దీపావళి పర్వదినాన జోగినిల ఇంట నిర్వహించిన దీపావళి పండుగలో ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగినిలు తెలియ జేస్తూ.. ఎన్నో ఏళ్లుగా అంధకారంలో జీవిస్తున్న మా ఇళ్లల్లో శాశ్వత ప్రాతిపదికన కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయించడం పట్ల ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకు మునుపు శెట్టూరుస్టేషన్ తనిఖీ చేశా రు. అనంతరం జోగినీలతో పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, రూరల్ సిఐ శ్రీని వాసులు, ఎస్సై యువరాజు తదితరులు పాల్గొన్నారు.

జోగినీలతో దీపావళి సంబరాల్లో ఎస్పీ

అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

- నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని నగర మేయర్ మహ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 47, 48 డివిజన్ల పరిధిలో మంగళవారం నగర మేయర్ మహ్మద్ వసీం పర్యటించారు. ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాలైన యువజన కాలనీ, రజక నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో మ ఏయర్ వసీం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులను జరిగిన అంచనాలను తయారీ చేయకపోవడంపై అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై అంచనాలను త్వరితగతిన తయారీ చేయాలని సూచించారు. అదే విధంగా రంగస్వామి నగర్‌లో కల్వర్టును పరిశీలించిన మేయర్ వసీం కల్వర్టును వెడల్పు చేయడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో కార్పోరేటర్లు శ్రీనివాసులు, దుర్గాదేవి, ఎస్ఈ నాగమోహన్, నాయకులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలు లోగో ఆవిష్కరణ

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర క్రీడా సాధికారత సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జగనన్న క్రీడా సంబరాలు లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐదు (క్రికెట్, షెటిల్, బ్యాడ్మి ంటన్, వాలీబాల్,కబడ్డి) అంశాలతో మొదటిసారిగా సుమారు 50 లక్షల ప్రైజ్‌మనీతో డిసెంబర్ 21వ తేదిన రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను ప్రతి నియోజకవర్గం లోనూ ఎంపికలు నిర్వహించి జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, మరియు రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించి, రాష్ట్ర స్థాయిలో ప్రతి భ కనబరచిన టీమ్‌లకు ప్రైజ్‌మనీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ప్లేయర్ జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లో మెంబర్‌గా ఉండాలని కావున మండల స్థాయిలోను మరియు నియోజకవర్గ స్థాయిలో గల క్రీడాకారులు అందరూ ఈ జగనన్న స్పోర్ట్స్ క్లబ్ మెంబర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా క్రీడా సాధికార సంస్థ ముఖ్య శిక్షకులు కె.జగన్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

కదిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కదిరి ఆర్‌అండ్‌బి బంగ్లా నందు మంగళవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు ప్రభుత్వ భూములను గుర్తించి మంజూరు చేయించాలని ఆ యన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాఘవేంద్ర, తహ శీలా ్దర్ ముకుంద, పిఆర్ఐ మధుసూదన, జేఈ తులసీప్రసాద్‌లు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే

ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : పట్టణంలోని వైఎస్సార్ నగర్ కాలనీలోని వైఎస్సార్ క్రాంగెస్ పార్టీ కార్యలయంలో మంగళవారం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటరు నమోదు కేంద్రాన్ని ఎమె ల్యే పివి సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023 మార్చిలో జరిగే రాయల సీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా, తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకో వాలని సూచించారు. యువత చురుకుగా పాల్గొని పనిచేయాలని పిలుపు నిచ్చారు. అంతే కాకుండా వైఎస్సార్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డికి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నిసాసాదిక్, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవిశంకర, రాజశేఖర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం మూసివేత

యల్లనూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోట వీధిలో వెలసిన శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయాన్ని మంగళ వారం ఉదయం మూసివేశారు. సూర్యగ్రహణం కారణంగా వేకువజామునే స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం అర్చకులు ఆలయం తలుపులు మూసివేశ ారు. తిరిగి గ్రహణం ముగిసిన తరువాత ఆలయ ద్వారాలు తెరిచి శుద్ధి చేసి స్వామివారికి పూజలు నిర్వహించారు.

ఆలయాన్ని మూసివేసిన దృశ్యం

రోడ్డు మరమ్మతులు చేపట్టిన యల్లనూరు రైతులు

యల్లనూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఇటీవల చిత్రావతి నది ఉధృతంగా ప్రవహించి యల్లనూరు - తాడిపత్రి రహదారిలోని బ్రిడ్జి కోతకు గురైంది. దీంతో స్కూల్ విద్యార్థులు, అధికారులు రాకపోకల దృష్ట్యా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మంగళవారం యల్లనూరుకు చెందిన రైతులు 10 ట్రాక్టర్లతో మట్టి, రాళ్లు తోలుతూ తాత్కాలిక రహదారి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

మట్టిని తోలుతున్న దృశ్యం

ప్రజలు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రజలు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మీయా పేర్కొన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలోని వార్డు సచివాలయాల్లో జరుగుతున్న ఆధార్ అప్‌డేట్ క్యాంపును మంగళవారం ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా జయనగర్‌కాలనీ, అంబేద్క ర్‌నగర్, రజకపేట, శ్రీరాములుపేట, వడ్లపాలెం, తదితర వార్డు సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ కొరకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత వార్డు సెక్రటరీలను ఆయన ఆదేశించారు.

క్యాంపును పరిశీలిస్తున్న కమీషనర్ జబ్బార్మీయా

తాడిపత్రిలో అండర్-12 మిక్స్‌డ్ జెండర్ క్రికెట్ పోటీలు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో అండర్-12 మిక్స్‌డ్ జెండర్ క్రికెట్ పోటీలు ప్రారంభ మయ్యాయి. మంగళ వారం జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో తాడిపత్రి, ఎస్ఎస్ఎఎన్ అనంతపురం జట్లు పోటీపడ్డాయి. ఆద్యంతం ఆసక్తిగా సాగిన మ్యాచ్‌లో ఎస్ఎస్ఎఎన్ అనంతపురం జట్టు గెలిచింది. గౌతమి అనే క్రీడాకా రిణి 80పరుగులతో మగపిల్లలతో పోటీ పడి పరుగులు చేయడం చూపరు లను ఆకట్టుకుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్ల క్రీడాకారులను సీనియర్ కోచ్ సాదిక్‌వలి పరిచయం చేసుకున్నారు. మహిళలు విస్తృతంగా పాల్గొనాలనే ఉద్దేశ్యంతో ఎసిఎ, ఆర్డీటి సంస్థలు సంయుక్తంగా మిక్స్‌డ్ జెం డర్ పోటీలు నిర్వహిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు సైతం ఆడపిల్లలు అని చిన్నచూపు చూడకుండా క్రీడల్లో ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్డీటి కోచ్ భార్గవ్, అనంతపురం జట్టు కోచ్ శర్మాస్‌వలి పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కోచ్ సాదిక్‌వలి

సూర్యగ్రహణంతో ఆలయాల మూసివేత

తాడిప త్రిఅర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణం కారణంగా పట్టణంలోని పురాతన ఆలయాలైన శ్రీచింతల వేంకట రమణస్వామి, శ్రీబుగ్గరామ లింగేశ్వర స్వామి ఆలయాలతో పాటు పట్టణంలోని ఆలయాలను మంగళవారం ఉదయం నుండి రాత్రి 7 గంటల వరకు మూసివేశారు. ఇందులో భాగంగా శ్రీచింతల వేంకట రమ ణస్వామి ఆలయంలో వేకువజామున సుప్రభాతసేవ కైంకర్యాల అనంతరం ఆలయాన్ని మూసివేశారు. గ్రహణం అనంతరం ఆలయాన్ని శుద్ధిచేసి పుణ్యాహవాచనము, కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు మురళిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, కనకాద్రి లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు

శ్రీమల్లేశ్వరస్వామిని దర్శించుకున్న అడిషనల్ఎస్‌పి కె.వి.రామకృష్ణ ప్రసాద్

కొత్తచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని నారేపల్లి పంచాయతీ కదిరప్పపల్లి సమీపంలో మల్లప్పకొండలో కొలువుదీరి ఉన్న అతిపురాతనమైన శ్రీమల్లేశ్వర ఆలయంనకు శ్రీసత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్‌పి కె.వి.ంావ ఎకృష్ణప్రసాద్, కొత్తచెరువు ఎస్ఐ కె.ఎం.లింగన్నలు తమ సిబ్బందితో కలసి సోమవారం ఉదయం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లప్ప కొండపైకి అడవిలో నడుచుకుంటూ శ్రీ మల్లేశ్వర ఆలయంను సం దర్శించారు. అక్కడ ఒక పెద్ద గుండు క్రింద వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తిక్కప్ప ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. అక్కడే వెలసిన శ్రీనందీశ్వరుడు, శ్రీవీరభద్రుడు, శ్రీఆంజనేయ స్వామిలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. మల్లప్పకొండలో కత్తెరదొన, నీటికొలను తదితర వాటిని పరిశీలించారు.

అనంతరం ఆలయ నిర్వాహకులు బుచ్చయ్యగారిపల్లి శ్రీని వాసులు కుటుంబ సభ్యులు, అలాగే అగ్రహారం సర్పంచ్ నాగేంద్రమ్మ, నరసి ంహులు కుటుంబ సభ్యులు, కొడపగానిపల్లి కేశవ తదితరులు అడి షనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్ఐ కె.ఎం. లింగన్నలకు పూల మాలలు వేసి శాలువలతో సత్కరించారు. అనంత రం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అల్పాహారం స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినం రోజున చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు వందల సంఖ్యలో విచ్చే స్తున్నందున ఆలయంకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతూన్నరని, భక్తుల సౌకర్యార్థం రహదారి ఏర్పాటు చేయ వలసిందిగా కోరారు. ఈ సం దర్భంగా అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ, అతిపురాతనమైన మల్లప్ప కొండపై వెలసిన శ్రీమల్లేశ్వర స్వామిని దర్శిం చుకోవడం చాలా అదృష్టంగా బావిస్తున్నానని, ఇలాంటి పురాతన ఆలయా లను అభివృద్ధి చేయడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలియజేశారు.

ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న అడిషనల్ ఎస్‌పి

అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

ప్రశాంతి నిలయంలో దీపావళి సంబరాలు

పుట్టపర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి సన్నిధి ప్రశాంతి నిలయంలో దీపావళి సంబరాలు ఘనంగా జ రిగాయి విశ్వమావాళి జీవితాల్లో వెలుగులు నింపే ఆకాంక్షతో భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దీవెనలు కోరుకుంటూ వేడుకలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, దివ్యమైన దీపావళిని ఘనంగా నిర్వహించారు. అసుర నరకాసురుడిని సంహరించిన సత్యభామ శ్రీకృష్ణుని ఇతివృత్తాంతాన్ని భగవాన్ బాబా తన భక్తకోటికి ఇచ్చిన సందేశాన్ని నెమరు వేసుకున్నారు. బాబా వారికి అత్యంత ప్రీతిపాత్రమైన దీపావళి వేడుకలు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహించింది. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ పరివారం సాయి విద్యాసంస్థలు, భక్తులు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాబా నివాసం యజుర్మందిరం వద్ద బాబాకు ఇష్టమైన బాణాసంచా పేల్చి ఆనందరంగా వేడుకలు నిర్వహించారు.

ప్రశాంతి నిలయంలో దీపావళి సంబరాలు దృశ్యం

వేడుకలను వీక్షిస్తున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బృందం

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలి

- సకాలంలో ఉద్యోగులు బయోమెట్రిక్ నమోదుచేయాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

కదిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు అర్హులై లబ్ధిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని సత్యసాయిజిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో మంగళవారం కదిరి మండల పరిధిలోని కొండమనాయునిపాళ్యం, మొటుకపల్లి గ్రామ సచివాలయాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అటెండెన్స్ రిజిష్టర్లు, స్పందన, లబ్ధిదారుల జాబితా తదితర వివరాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ సకాలంలో ఉద్యోగులు బయోమెట్రిక్ నమోదు చేయాలన్నారు. సచివాలయానికి వస్తున్న ప్రతి సర్వీసును ఎప్పటికప్పుడు పరిష్కరించి పెండింగ్ లేకుండా విధులు నిర్వహించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సచివాలయాల పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పాఠశాలల తని ఖీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను పరిశీలించి గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు మధ్యాహ్నం కూడా ప్రజలకు అందు బాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ శ్రామ్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని బడిమానేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని ఆదేశించారు. నేటి నుండి 31వ తేదీ వరకూ విద్యార్థుల సౌక ర్యార్థం సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రవ ంలో ఆర్డీఓ రాఘవేంద్ర, తహశీల్దార్ ముకుంద, ఎంపి డిఓ సుధామణి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్

పోషక సూచీలు మెరుగవ్వాలి - జిల్లా కలెక్టర్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అంగన్‌వాడీలు సమర్థవంతంగా పనిచేసి పిల్లల పోషక సూచీలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. జిల్లాలో 23000 మంది పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు లేరని, పదివేలవ ందికిపైగా పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని తెలిపారు. తల్లిదండ్రులకు ఆర్థిక భరోసానిచ్చే సంక్షేమ పతకాలతోపాటూ ప్రత్యేకించి పోషక ఆహారం అందించే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ వంటి పతకాలు అమలు చేస్తున్నా పెద్ద సంఖ్యలో పిల్లలు పౌష్టికాహారం లోపంతో ఉండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

మహిళా పోలీసులు, అంగన్‌వాడీలు సమన్వయంతో పనిచేసి మూడు నెలల్లోగా పోషక సూచీలు మెరుగయ్యేలా చూడాలన్నారు. కుపోషణతో ఉన్న పిల్లల ఎత్తు, బరువు ప్రతి వారం నమోదు చేసి గుడ్లు, పాలు, బాలామృతం అంగన్‌వాడీల్లోనే తినేలా చూడాలన్నారు. స్థానిక కలెక్టరే ట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ భవనాలు గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణంపై సమీక్ష చేస్తూ పలు వురు ఎంపిడిఓలు, పంచాయితీ రాజ్ ఇంజినీర్లు సమీక్షల్లో ప్రవర్తిస్తున్న తీరు సరిగా లేదని మండిపడ్డారు. సమీక్షలకు కనీస సమాచారం లేకుండా వస్తున్నా రని, పురోగతిపై వాస్తవ విరుద్ధమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు. వారం వారం భవన నిర్మాణాల స్టేజ్ ఆఫ్ దేషన్‌పై ఫోటోలు సమర్పించాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారు లను ఆదేశించారు. గడపగడ పకు కార్యక్రమం ద్వారా ఆమోదించిన పనులను నెలాఖరు లోగా గ్రౌండింగ్ చేయాల న్నారు. మిగులు విధులు ఉన్న సచి వాల యాలు అదనపు పనులకు అంచనా వివరాలు అప్‌లోడ్ చేయా ల న్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, పంచాయితీ రాజ్ ఎస్ ఈ భాగ్యరాజ్, డీఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పీడి వేణు గోపాలరెడ్డి, డీపీఓ ప్రభాకర్‌రావు, సీపీఓ ప్రేమ్‌చంద్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఎహసాన్‌బాషా, మెప్మా పిడి విజయలక్ష్మి, జడ్పి డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

కార్యకర్తలకు అండగా ఉంటా - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త : వైఎస్సార్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి అండగా ఉంటానని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని మైనార్టీ నాయకులు జౌళి బాబా స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన తేనీటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీకి వెన్నెముకలాంటి వారిని అన్ని విధాలా అదుకుంటా నన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆపన్న హస్తం అంది ంచేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సున్నంపల్లి పంచాయితీ, తంగేడుకుంట పంచాయితీల్లో రహదారులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా స్థంబించిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి నాయకులు తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వంతెనల నిర్మాణాలకు యుద్ధప్రాతిక పదికన చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ పోలప్పను ఆదేశించారు. మండల కేంద్రానికి వైసిపి కార్యకర్త టీకే కరీం కాలి గాయంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. కొంత నగదు ఆర్థిక సాయం చేశారు. డిఎంహెచ్‌ఓ పింఛన్ వచ్చేలా చర్యలు చేపట్టాలని ఎంపిడి ఓ ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, వైసిపి నాయకులు తమ్ముల షామీర్‌బాష, కోళ్ల క్రిష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, రాజునాయుడు, భారతి సిమెంట్ రఫి, రామసుబ్బారెడ్డి, గోవ